ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 05 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06

## పలువురికి సిపిఐ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్):** ఇటీవల నల్గొండలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలలైన ధర్వేశిపురం గ్రామానికి చెందిన సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలుకరాజు రాములు, అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నమాజీ మండల కార్యదర్శి జినుకుంట్ల సోమయ్యలను సిపిఐ మాజీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లెపల్లి ఆదిరెడ్డి ఇంటికి వెళ్లి వాళ్ళను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఓదార్చరు.ఆయన వెంట సిపిఐ నాయకులు దోటి పందరి,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్,తొరకొప్పుల నాగయ్య, సూరయ్య,ఎల్లయ్య ఉన్నారు.

# శోభాయాత్రకు సర్వం సిద్ధం

### నిఘా నీడలో గణేష్ శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ
### 950 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు
### జిల్లా వ్యాప్తంగా 5984 విగ్రహాల ఏర్పాటు
### ఊరేగింపులో డిజెలకు అనుమతిలేదు
### పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలు
### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్







**ప్రజాపక్షం/నల్లగొండ :** రేపు జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ ఫంక్షన్ హాల్లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ రేపు శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శోభాయాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసాకర్యం కలగకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిమర్జనం జరిగే ప్రదేశాలు చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా చూడాలని తెలిపారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణం స్పందించాలని పలు చూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా సూచించారు.గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డిజెలకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించితే డిజెలను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసిం ది. జిల్లాలో ఎస్పి పర్యవేక్షణలో ఒక ఏఎస్పి, అడిషనల్ ఎస్పి, ఐదుగురు డిఎస్పిలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్ఐలు, 850 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఏర్ సిబ్బంది స్పెషల్ పార్టీ తో కలిపి మొత్తం 950 బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

**సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1500 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

పట్టణ కేందర్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్

* హాలియ దేవరకొండ నుంచే హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు ఎంజె గౌడ్ ఎక్స్‌రోడ్డు, ఈద్గా వయా మునుగోడు బై పాస్ ఐటీ హబ్ మీదిగా మళ్ళించనైనది.
* మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.
* హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్ పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది.
* హైదరాబాద్ నుంచి హాలియ దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్, ఈద్గా వయా,ఎంజె గౌడ్ ఎక్స్‌రోడ్డు, మీదిగా మళ్ళించనైనది.
* దేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డిఈఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, సిఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్‌చంద్రపవార్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నేరాల నియంత్రణ, అసాంఘీక కార్యకలాపాలను అడ్డుకట్ట వేయడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్‌లు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన దాదాపు వంద సీసీ కెమెరాలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, జేసీ అమిత్‌నారాయణ్‌లతో కలిసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌లు ప్రారంభించి మాట్లాడారు. అన్ని ప్రధాన కూడలిలలో, కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నార. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్‌శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలను, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించామన్నారు. ప్రతి కాలనీలో వ్యాపార సముదాయాల్లో గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ వ్యాపార సముదాయాల యజమానులు మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10లక్షలను అందించగా వారిని అభినందించారు. అనంతరం ఎస్పీ మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు రామనర్సయ్య, నాగభూషణ్, పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బంది, వ్యాపారులు ప్రజలు పాల్గొన్నారు.


**జిల్లాలో 2300 సిసి కెమెరాలు :** జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2300 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. గురువారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జాతీయ, రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీలు, ముఖ్య పట్టణాలు, మండల కేంద్రాల జనసంచారం లేని ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో 90 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల, పెద్దవూర, పతంగి టోల్ ప్లాజాలోని సీసీ కెమెరాలను జిల్లా కేంద్రానికి, హైద్రాబాద్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. నేరాలు చోటు చేసుకున్నా సునాయసంగా ఛేదించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ వ్యాపార సంస్థలు, పెద్ద భవనాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. ఆయన వెంట స్థానిక డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, సీఐ నాగభూషణరావు, ఎస్‌ఐలు రాంబాబు, అమ్రిన్, చంద్రయ్యలు ఉన్నారు.



## మల్లమ్మకు సంతాపం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన మంద మల్లమ్మ(75) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లమ్మ సీపీఐ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని అన్నారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట గువ్వల మట్టయ్య, మంద లింగయ్య, ఎర్ర ప్రమీల, లలిత, శ్రీను, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లు ఆమోదించండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ఈమెయిల్ ద్వారా లేఖను పంపినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులను ఆమోదించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ, శాసనమండలిలో బీసీ బిల్లు పాస్ చేశారు. కులగణన సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా శాతం 56.33శాతం కనుక కులగణన సర్వే నివేదికను దృష్టిలో పెట్టుకోని రిజర్వేషన్లు పెంచి బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గురు పూజోత్సవం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో గురు పూజోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని వివిధ రంగాల్లో ఉండే నిపుణులు తయారు చేసేది గురువులు అని ఈ వృత్తి చాలా పవిత్రమైందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, లలితకుమారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీహరి పద్ధతులు మార్చుకోకపోతే ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ ఉద్యమంలో ఓయు జెఎసి నేతగా ప్రధాన భూమిక పోషించిన బట్టు శ్రీహరి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థినులు ఉచిత చదువుతో పాటు ఉచిత హాస్టల్ వసతితో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలను అబాసుపాలు చేసేందుకు కుట్ర పన్నడం సముచితం కాదని లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కోట్యానాయక్ స్పష్టం చేశారు. గురువారం కోదాడలో ఆయన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ బడుగు, బలహీన వర్గాల బాలికలకు సాంకేతిక విద్య అందించడంతో పాటు వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విద్యాసంస్థపై ప్రతి విద్యా సంవత్సరం అడ్మిషన్ల సమయంలో కొంతమంది చేస్తున్న కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని బట్టు శ్రీహరి వారికి వత్తాసు పలకడాన్ని వారు ఖండించారు. ఈనెల 1న హైద్రాబాద్‌లో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆ కళాశాల యాజమాన్యాన్ని అడ్డుకోవడంతో పాటు వారి నుంచి ఫైళ్లు లాక్కోవడాన్ని ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మావత్ రాజునాయక్, జిల్లా అధ్యక్షులు భూక్య రవినాయక్, ప్రధాన కార్యదర్శి నాగు నాయక్, నాగరాజు నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## ప్రతిరైతు నానో యూరియా వాడాలి



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని స్ప్రై యూరియా వల్ల దిగుబడి ఎక్కువగా ఉంటుందని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు. గురువారం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో కోదాడ పరిధిలోని తమ్మరలో నానో యూరియాపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానో యూరియా వాడటం వల్ల వాతావరణ, నీటి, నేల కాలుష్యం తగ్గుతుందని, ఈ స్ప్రే ఆకుల మీద పడటం వల్ల వెంటనే దాని రిజల్ట్‌తో పాటు పొలం వేపుగా ఎదిగివస్తుందని అన్నారు. యూరియా వేయడం వల్ల నేల కాలుష్యం అవుతుందని, యూరియా మొక్క మొక్కకు మద్యంలో పడటం వల్ల ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పాలెం రజిని, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఎఈవోలు నగేష్, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల శ్రీధర్, సామినేని వెంకటేశ్వర్లు, కనగాల కొండయ్య, మందారపు నాగేశ్వరరావు, కనగాల పుల్లయ్య, మాతంగి ప్రసాద్, బొల్లు రామకృష్ణ పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకోని మాట్లాడారు. సకాలంలో రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు సరిపడా యూరియా అందించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియాను పంపిణి చేయాలని లేనట్లయితే రైతులను సమీకరించి ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బావండ్ల పాండు, నాగేశ్వర్‌రావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత నగదు రహిత లావాదేవీలపై అవగాహన



**ప్రజాపక్షం/చండూరుః** నాబార్డు మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్వర్యంలో నిర్వహింపబడిన అక్షరాస్యత నగదు రహిత లావాదేవీల సదస్సును గురువారం రైతు సేవా సహకార సంఘం చండూరు నందు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సంఘం అధ్యక్షురాలు , డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ చండూరు మండల రైతు సోదరులకు అక్షరాస్యత నగదు రహిత లావాదేవీల పై అవగాహన కల్పించారు. జిల్లా సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసకుకోవాలని సూచించారు. సహకార బ్యాంక్ ద్వార రైతులకు అందుతున్న రుణాలు, బ్యాంక్ రైతులకు చేస్తున్న సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసిసిబి బ్రాంచ్ చండూరు మేనేజర్ అనుముల భరత్, ఎఫ్ఎస్‌పిఎస్ సంఘం కార్యదర్శి పాల్వాయి అమరేందర్, ఇఫ్కో టోక్యో ఇన్సూరెన్స్ మేనేజర్ , సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొ



## ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని శ్రీసాయిత్రివేణి డిగ్రీ, పిజి కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని విద్యానగర్ శ్రీసాయి త్రివేణి డిగ్రీ, పిజి కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడి నుంచి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా, ఎన్నో పదవులు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, గంజికుంట్ల గోపినాథ్, ఉయ్యాల నర్సయ్య పాల్గొన్నారు.

## అన్నదానం చేయడం హర్షణీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టిగణేష్ విగ్రహం వద్ద మున్సిపాలిటి జూనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తన తల్లిదండ్రులు సోమగాని కమల రమణయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షనీయమని మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి అభినందించారు. ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా పర్యావరణ పరిరక్షణ కోసం మోదుగు ఆకులతో తయారు చేసిన విస్తారాకులు వాడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కిరణ్, డిఈ సత్యరావు, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఓ కళ్యాణి, టిపిఓ సోమయ్య, సీనియర్ అసిస్టెంట్ మాధవి, శ్రీను, గౌసుద్దీన్, మనోజ్, యాదగిరి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిమజ్జనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ కోరారు. గురువారం పట్టణంలోని 9వ వార్డు ఎన్‌టిఆర్ కాలనీలో ఈగల్ ఉత్సవ కమిటి గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తన కుమారుడు పెరుమాళ్ళ మౌనిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నిమజ్జన కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు బండమీది రజిత, మల్లమ్మ, ఉప్పలమ్మ, దేవరగట్ల వసంత, ఈగల్ ఉత్సవ కమిటి సభ్యులు బాలెంల సాయికుమార్, ఎస్‌కె నయీం, శేఖర్, క్రాంతి, ఉదయ్, ప్రసాద్ పాల్గొన్నారు.



# రైతులను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యూరియా కొరతని రైతులను బిఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో జరుగుతున్న సమస్యలను ప్రజలు మరిచిపోవాలని ఉద్దేశ్యంతో యూరియా కొరత ఉందని రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులను రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

# సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గుండా లమండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అనంతుల రామచంద్రయ్య మండల సమస్యలపై ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరతను నివారించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు అందజేయాలని, మండలంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఆయా గ్రామాల నుండి లింక్ రోడ్ల ద్వారా మండల కేంద్రానికి రోడ్లు నిర్మించాలని తదితర డిమాండ్లతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కొము రయ్య, జోసఫ్, శ్రీశైలం, స్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపి సోయం బాబురావులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు రమావత్ లాలునాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య రిజర్వేషన్ చిచ్చులు పెట్టి, వాటి మధ్య తగాధాలు సృష్టించి, రాజకీయ లబ్ది పొందాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావ్‌లు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బంజారా సమాజంకు రిజర్వేషన్లు ఇచ్చిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ పార్టీని అవమానించే విధంగా వారు సుప్రీం కోర్టులో బంజారాలను తొలగించాలని కుట్ర చేస్తూ కేసు వేయడం అనేది కాంగ్రెస్ పార్టీకే అవమానం అని, ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిద్దరిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు.

# అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/కోదాడ:** భారతదేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదానం నిర్వహిస్తారని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎడవల్లి బాల్‌రెడ్డి, జిల్లా ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్‌గౌడ్ లు అన్నారు.



# స్వామి వివేకానంద యువజన సంఘం అన్న ప్రసాద వితరణ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్‌లో గల స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణములకు అధిపతి అయిన గణపయ్య నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి, టిపిసిసి కార్యదర్శి తంగేళ్లపల్లి రవి కుమార్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మార్తా వెంకటేషంలు హాజరై గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ జెయింట్ కలెక్టర్లకు సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు పసుపునూరి మనోహర్, జూలూరి కిరణ్, ఎడవెల్లి నవీన్ కుమార్, మంచి కంటి రవికుమార్, కూరెళ్ళ విశ్వం, మంచ్యాల రమేష్, బాదం వెంకటేశ్వర్లు, బెలిదే ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్) :** భక్తళాపురం గ్రామంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని భక్తళాపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 1999లో అంగన్‌వాడీ భవనం నిర్మాణం జరిగిందని అనాటి నుండి ఈనాటి వరకు భవనానికి చుట్టు ప్రహరీగోడ నిర్మించకపోవడం వల్ల కుక్కలు, పందులు, పశువులకు నిలయంగా మారిందన్నారు. వెంటనే ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికార పార్టీ వారికి, పార్టీ కండువా కప్పుకుంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఒత్తిడి చేయడం మానుకొని అర్హులైన వారందరికి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, అందరికి ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది అడివయ్య, ఇరుగు రమేష్, నెమ్మాది పిరయ్య, గోపాల్‌దాస్ వెంకన్న, నెమ్మాది నర్సయ్య, సోమయ్య, రాములమ్మ పాల్గొన్నారు.

# పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ సేవలు భేష్



**ప్రజాపక్షం/దేవరకొండ;** పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటి ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పల్లా నర్సిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పల్లా నర్సిరెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటి ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం పడమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. పిఎన్ఆర్ సొసైటి అధ్యక్షులు పల్లా శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్, మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుభాష్, కొండల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేష్‌రావు, రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శ్రీధర్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, జగత్‌రెడ్డి, రాజిరెడ్డి, దస్రు, ఇద్దయ్య, తులసిరాం, వెంకటేశ్వర్‌రావు, సైదులు, నర్సింహా, ప్రకాష్, దేవేందర్, శ్రీను, అంజి పాల్గొన్నారు.

# మేము ఎంతో మాకు అంత వాటా ఇవ్వాల్సిందే



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నాభాలో మేమెంతో మాకంత వాటా చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి మనసుని ప్రసాదించాలని కోరుతూ గురువారం పట్టణంలోని రామగిరి లో గల వినాయక మండపం వద్ద బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందినవారము 110 కులాలపైగా ఉన్నామని మొత్తం జనాభాలో సుమారు 60 శాతం ఉన్న ప్రాథమికంగా ప్రభుత్వ అంచనాలు .గత 75 సంవత్సరాల నుండి కేవలం జెండాలు మోసే కార్యకర్త లాగానే అన్ని రాజకీయ పార్టీలు బీసీలని వాడుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్నాస్ వినయ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రాజ్ కుమార్ యాదవ్ , రమేష్ ,పృధ్విరాజ్, ప్రభాకర్ ,జితేందర్, వినయ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రో కబడ్డీ టెక్నికల్ అంపైర్‌గా వీరస్వామి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఇంటర్నేషనల్ స్థాయిలో జరుగుతున్న ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు టెక్నికల్ అఫిషియల్ అంపైర్ గా హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎన్నికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియోషన్ అద్యక్ష,కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి,నామా నరసింహారావులు గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణా క్రీడాకారుడికి ఇంత మంచి అవకాశం,గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమన్నారు. అలాగే ఆయన ఎంపికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర అసోసియోషన్ బాధ్యులు కాసాని వీరేష్,మహేందర్ రెడ్డి,రెఫరీస్ బోర్డు చైర్మన్ సత్యనారాయణ,కన్వీనర్ అనీల్ కుమార్,టెక్నికల్ కమిటీ చైర్మన్ శ్రావణ్,ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి,రెఫరీస్ బోర్డు కో కన్వీనర్,ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ రెఫెరీ వి.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. వీరస్వామి ఎంపిక పట్ల హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని క్రీడాకారులు,మేదావులు,ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులదే కీలకపాత్ర



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని వారి సేవలు వెలకట్టలేనివని విజ్ఞాన్ యూనివర్సిటీ డైరెక్టర్ డా.ఎం.సుబ్బారావు పునరుద్ఘాటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డా॥ సర్వేపల్లి రాధాకృష్ణను ఘన నివాళులర్పించారు. ఇక వర్సిటీలోని అధ్యాపకులకు వాలీబాల్, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, చెస్, క్యారమ్స్, □యరమ్స్ టెన్నిస్ వంటి క్రీడీ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎల్‌బసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రాసాల కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి నుండి ఎల్‌ఓసి ద్వారా వారి వైద్యం కోసం రూ.3,50,000 వారికి అందజేశారు. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని వారు కూడా మెరుగైన వైద్య సేవలు పొందాలని ప్రైవేటు ఆసుపత్రిలో లాగా వైద్యం చేయించుకోవాలని కోరారు. ఎవరు కూడా ఇబ్బందులకు గురికావద్దని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, రాసాల నవీన్, రాసాల అలివేల పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడుల లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకమైన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిరియాల వెంకటేశ్వర్లు, పాలకూరి నరసింహ,మిర్యాల వెంకటేశం, నారబోయిన సుధాకర్, మిర్యాల మధుకర్, రావిరాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాహత్‌ఖానం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణకౌండిన్య, సీహెచ్.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, చిన్నబాబు, రవీందర్‌రావు, లక్ష్మి నీలిమా, కిషన్, సునీత, అనిత, శ్రీను, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా చిన్నబాబు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగంలో అసిసోయేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జె.చిన్నబాబుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారం లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అకాడమి కోఆర్డినేటర్ చిన్నబాబు రాష్ట్ర స్థాయి పురస్కారం రావడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు.

## అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, చిత్రకంటి మల్లేశం, ఏటెల్లి పరమేష్, గోగు సైదులుయాదవ్, మేకల వేణుయాదవ్, బొడిగె మచ్చగిరి, బన్ని, శివ, నాని తదితరులు పాల్గొన్నారు.



# సమతుల్య మైన ఆహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మెరుగైన జీవనశైలి కోసం యోగా,వ్యాయామం వైపు దృష్టి సారించాలని నల్లగొండ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యం వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం జాతీయ పోషణ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ పోషణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో వివిధ రకాల పోషక పదార్థాలు, సమతుల్య ఆహారం మెరుగైన జీవనశైలి కోసం యోగా ,వ్యాయామం లాంటి విషయాలపై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ కే . శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యార్థినులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు మన దేశంలో జాతీయ పోషకాహార వారోత్సవాలు జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి .అరవింద,అధ్యాపకులు డాక్టర్ సంధ్య, డాక్టర్ సమత, డాక్టర్ సునీత,గ్రంధాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రాజారామ్, డాక్టర్ సరిత, ఆంజనేయులు, చైతన్య సుధ, సంతోష్,, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు



**ప్రజాపక్షం /నిడమనూరు:** మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి తరలిస్తున్నప్పటికిని రెవిన్యూ, మైనింగ్ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ముడుపుల మత్తులో తుళుతున్నట్లు సిపిఎం నాయకులు ఆరోపించారు, మండలంలోని మారుతివారి గూడెం గ్రామంలో సర్వేనెంబర్ 840లో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ ఏనే భూమి ఆక్రమణలకు గురవుతుందని అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూమిలోని మట్టిని అక్రమంగా తరలిస్తూ భూమిని ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నప్పటికిని అధికారులు తమకు ఎందుకులే అన్న చందంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ఆరోపించారు, గురువారం పార్టీ సభ్యులతో కలిసి మట్టి తవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక అధికార పార్టీ నాయకులు ఎదేచ్ఛగా ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలు జరిపి, అనధికారికంగా, మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ప్రతిరోజు అక్రమంగా మట్టి తరలించకపోతున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్,తోటపల్లి బాల నారాయణ లంకలపల్లి పరిపూర్ణాచారి,రామ్ మల్లయ్య, సలికంటి పెద్దలు,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/హాలియా:** కుక్కలపై నియంత్రణ కలిగి ఉండడంతో పాటు రెబీస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు.గురువారం హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వీధి కుక్కల నియంత్రణ రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగామున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి మాట్లాడుతూ పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉంటుందని అందువలన ఒంటరిగా వెళ్లకూడదని చెప్పారు. ఇంట్లో పెంచే కుక్కలను నిర్లక్ష్యంగా బయటకు వదిలిపెట్టకుండా యజమాని పర్యవేక్షణలోనే బయటకు తీసుకువెళ్ళాలని సూచించారు.రేబిస్ వ్యాధి ప్రాణాంతకమని, వీధి కుక్కల నుండి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటలలోపు తప్పనిసరిగా రేబిస్ ఇంజెక్షన్ వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో శునకాల నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , పర్యావరణ ఇంజనీర్, రవికుమార్ ,మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం పరిశీలన

**ప్రజాపక్షం/ నిడమనూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం మండల పరిధి ఊట్కూరు వద్ద ఏర్పాటు చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం పరిశీలించారు. గతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఊట్కూరు వద్ద ఏర్పాటుచేసిన స్థలాన్ని మాజీ సిఎల్పీ నాయకుడు కుందూరు కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయ వీర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించి తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేశారు. ఈ మేరకు కలెక్టర్ గురువారం స్థలాన్ని పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం ఉన్న పది ఎకరాల భూమికి గాను మరో 7,8 ఎకరాల స్థలాన్ని స్కూల్ నిర్మాణానికి రైతుల నుంచి సేకరిస్తే స్కూల్ నిర్మాణానికి బాగుంటుందని ఈ మేరకు రైతులతో మాట్లాడి స్థల సేకరణ చేపట్టాలని గ్రామస్తులకు, అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆమె వెంట మిర్యాలగూడ అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, నిడమనూరు తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో బోనగిరి రమేష్, డి ఈ శైలజ, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ సర్పంచ్లు నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి మాధవి ప్రియ, సర్వేయర్ విజయ్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు అభ్యున్నతికి కృషి



**ప్రజాపక్షం/హాలియా:** మున్నూరు కాపుల అభ్యున్నతికి కాపు సంఘం నాయకులు నిరంతరం కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచి సత్యనారాయణ అన్నారు. గురువారం హాలియాలోని ఉద్యోగుల విశ్రాంతిభవనంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శిగా ఎన్నికైన కంచి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకట నరసయ్య పాల్గొని వారు మాట్లాడుతూ మండలంలోని మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం సంఘం సభ్యులు కృషి జరపాలని చెప్పారు. నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా అనుముల మండలంలో మున్నూరు కాపులు ఉన్నారని తెలిపారు. అందువల్ల సంఘం సంఘం బలోపేతానికి కృషి చేయాలిని కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, హాలియా పట్టణ అధ్యక్షులు గోపీ శెట్టి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నాట్కో ఫార్మాసూటికల్స్‌లో నిరసన సెగ

**ప్రజాపక్షం/నందికొండ: గత** 23 సంవత్సరాలుగా నాట్కో ఫార్మాసూటికల్స్ లోసాధారణ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులర్ చేయడంతో పాటు పేస్కేలు అమలు చేయాలని సాధారణ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం మధ్యాహ్నం నాట్ కోఫార్మసిటికల్స్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 23 మంది ఉద్యోగులు గత 23 సంవత్సరాలుగా నాట్కో ఫార్మాసూటికల్స్ లో సాధార ణ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని కంపెనీ యాజమాన్యానికి దశాబ్ద కాలంగా తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రతతో పాటు పేస్కేలును అమలు చేయాలని తమ గోడును యాజమాన్యానికి వెళ్ళబోస్తున్నా పట్టించుకోవడంలేదని రెండు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహిస్తున్న తమను కాదని కొద్దిరోజుల క్రితమే విధుల్లో చేరిన 9 మందిని రెగ్యులర్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు కంపెనీయాజమాన్యాన్నినిలదీశారు.తమను రెగ్యులర్ చేసేదాకా నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని వారు స్పష్టం చేశారు.





## పరామర్శ

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆత్మకూర్(ఎం)లో లోన్ పొందిన రైతు గంధమల్ల గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఆత్మకూర్(ఎం) వారి ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, ఎఎంసి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, రాం రెడ్డి, సిఈఓ కిరణ్ రెడ్డి, జి.నర్సింగ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలోని చెరువు వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు డిఎల్ పిఓ ప్రతాప్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కేదారేశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, బిల్ కలెక్టర్ బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయాలి

ప్రజాపక్షం/ రామన్నపేట: ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా నేతన్న భరోసా వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సరం క్రితం చేనేత కార్మికులకు ప్రకటించిన రుణమాఫీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రుణమాఫీకై చేనేత కార్మికులు ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. నేతన్న భరోసాకు ఎలాంటి షరతులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. రచ్చ యాదగిరి, గంజి అశోక్, గండూరి నరేష్, అందె పాండు, గంగుల మురళీ, జెల్లా నరేందర్, రఘు, మధు, జగన్ పాల్గొన్నారు.



# గణపయ్య అశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వెల్మజాల, మాసాన్‌పల్లి గ్రామాలలో నెలకొల్పిన గణనాథుళ్లకు గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాసాన్‌పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో గంగమ్మకు చీరా, సారా సమర్పించి గంగా హారతిని నిర్వహించారు. భగసింగ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద డా. వెంకన్న ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మార్కెట్ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ బిక్షం, మండల అధ్యక్షులు రాంరెడ్డి పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మునగాల: గణేష్ నిమజ్జనాలను విగ్రహా ఏర్పాట్ల నిర్వాహకులు, ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రెడ్డి నగర్ వారు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, రెడ్డి జనసంఘం నాయకులు ఉప్పల జానకిరెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/చండూరు: ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనంను జరుపుకోవాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని శివాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక పందపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్డీఓ శ్రీదేవి , నాంపల్లి తహసీల్దార్ దేవాసింగ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోడి వెంకన్న, ఇడికూడ రవీందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలను తొలగించే అదిదేవుడు గణపయ్య అశీస్సులు అందరిపై ఉండాలని చండూరు మండల టిడిపి అధ్యక్షుడు అబ్బనబోయిన అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు.

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులోని జెబిలో జెబి విల్లాస్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి దొడ్డి కృష్ణయ్య విద్యావతి, దొడ్డి విద్యా సాగర్ సరిత, యామగాని సైదులు రజిని, నామిని దేవేంద్ర స్వామి సరోజిని, వీరమళ్ల శేఖర్ ధనలక్ష్మీ దంపతులు గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు ఊరే నరేష్,



బూర్గు హరి, చెట్లపల్లి శ్రీనివాస్, కల్లు రాజేందర్‌రెడ్డి, సోమ జగన్, సముద్రాల శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/దేవరకొండ; పట్టణంలోని నందీశ్వర్ నగర్‌లో నెలకొల్పిన గణనాథున్ని గురువారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరిపై గణనాథుని అనుగ్రహం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సుభాష్, మాజీ ఎంపిటిసి రవీందర్‌రెడ్డి, రాములు, ఇద్దయ్య, కృష్ణ, తులసిరాం, సైదులు, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :వినాయకుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని మేలదుప్పలపల్లి రోడ్ లో గల శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం లో ఉన్న గణేశుని విగ్రహం వ ద్ద సుంకి శా ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ యమా కవితా దయాకర్,ఒగ్గు చిన్నయరావు,నరేష్ పాల్,వేణు కుమార్, కారింగు శ్రీను,శిరీష కుమార్,లక్ష్మి,మేరమ్మ,వెంకటేశం,కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/వేములపల్లి: శివాజీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నవ రాత్రి ఉత్సవాలను జరుపుకున్న గణేష్డు చేతిలోని లడ్డు ముస్లిం సోదరుడు షేక్ సలీం రూ.29, 900 లకు సొంతం చేసుకున్నాడు.

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/ఉండవెల్లి: స్వర్గీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడు వృత్తి నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగి ఉపాధ్యా వృత్తికి వన్నె తెచ్చాడని ఆయన జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమాలు పాల్గొని జయప్రదం చేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ ఒక ప్రకటన తెలిపారు.

## ఎన్ఐఆర్ఎఫ్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 70వ ర్యాంకు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్ఆర్డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేశారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్కమ్స్, ఔట్రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## యూరియా కోసం రైతుల అవస్థలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: యూరియా కోసం రైతులు అనేక రకాలుగా అవస్థలు పడుతున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పిఏసిఎస్ వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. హుజూర్‌నగర్‌కు యూరియా లోడ్ వస్తుందని తెలియడంతో హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద గురువారం తెల్లవారుజాము నుండే రైతులు యూరియా కేంద్రం వద్ద పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. లారీ యూరియా లోడ్ వచ్చే సరికి గోదాం తాళం తెరవకముందే రైతులు పెద్ద ఎత్తున క్యూ లైన్లో ఉన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి తమకు సరిపడా యూరియాను అందజేయాలని రైతులు కోరుతున్నారు.



ప్రజాపక్షం/మునగాల: మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా కోసం రైతులు క్యూలో నిల్చోకుండా చెప్పులను క్యూలో పెట్టారు.

ప్రజాపక్షం/మోటకొండూర్ : యూరియా బస్తాలను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని,అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను ప్రభుత్వ అధికారులు వెంటనే సర్వే చేసి నష్టపరిహారం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు డిమాండ్ చేశారు. అనంతరం మండల ఎంఈఓ సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్ వంగపల్లి సాయిలు, కొల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా సాయి కుమార్

ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూర్ మండల కుమ్మర సంఘం సమావేశంలో జిల్లా నాయకులు జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షునిగా జివిలికపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా కానుగుల ఉమేష్, ప్రధాన కార్యదర్శి కొరటూరి మధు, కార్యదర్శి శనిగరం ప్రదీప్, సహాయ కార్యదర్శి శనిగరం రఘుపతి, ప్రచార కార్యదర్శి పోతుగంటి బిక్షపతి, మండల కార్యవర్గ సభ్యులు జివిలికపల్లి నరసింహ, జివిలిక పల్లి పాండు, శనిగరం ఎల్లయ్య, కొరటూరి రమేష్, కానుగుల రమేష్, జివిలిక పల్లి ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మహిళా బీట్ ఆఫీసర్‌పై గొత్తికోయల దాడి




**- కేసు నమోదు చేసిన పోలీసులు**
**- మితిమీరుతున్న గొత్తికోయల ఆగడాలు**

ప్రజాపక్షం/జూలూరుపాడు : జిల్లా అడవుల్లో గొత్తికోయల ఆగడాలు మితిమీరుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి జిల్లా అడవుల్లో తలదాచుకుంటున్న వారు ఇక్కడి చట్టాలను వ్యతిరేకించి ప్రవర్తిస్తున్నారు. తాజాగా గత నెల 29 వ తేదిన జూలూరుపాడు మండలంలోని అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేస్తున్న గొత్తికోయలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆపాలంటూ చెప్పిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయలక్ష్మీ పై గొత్తికోయ మహిళలు విచక్షనారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు ఆలస్యంగా హల్ చల్ చేయడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నారు. వివరాల ప్రకారం జూలూరుపాడు మండలం పాపకొల్లు బీట్ పరిధిలోని రాసగానిగుట్ట అటవీ ప్రాంతంలో గొత్తకోయలు పోడు వ్యవసాయం చేస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో విజయలక్ష్మీ అక్కడికి చేరుకున్నారు. పోడు భూములు కొట్టి వ్యవసాయం చేయడం చట్టరీత్యా నేరమని, కొత్తచట్టం ప్రకారం కొత్తగా అడవులు నరకవద్దని ఉందని, అలా నరికితే నేరమని వారించారు. దీంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో గొత్తికోయ మహిళలు విచక్షనా రహితంగా ఆమెపై విరుచుకుపడి దాడికి పాల్పడ్డారు. సోషల్ మీడియాలో దాడికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో హవాక్కయిన బీట్ ఆఫీసర్ గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఎస్సై బాదావత్ రవి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు మొదలు పెట్టారు. దాడి జరిగిన ప్రదేశం, ఆదాడిలో ఎంతమంది గొత్తికోయలు ఉన్నారు, మహిళలు, పురుషులు ఎంతమంది అనేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ పోడు భూముల విషయంలో ఫారెస్టు అధికారులు, గిరిజనుల మధ్య వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయినా ఆగస్టు 29వతేదిన ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బయటకు పొక్కింది. విషయాన్ని అటవీ అధికారులు గోప్యంగా ఉంచడంలో ఆంతర్యమేమిటని, ఇప్పటి వరకు అటవీ శాఖ కనీస చర్యలు చేపట్టక పోవడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గొత్తికోయలను అడ్డుపెట్టుకుని ఏవరైనా పోడు కొట్టించే పనిలో ఉన్నారా, ఇటుగా వస్తే ఇబ్బందులు తప్పవనే భయానక వాతావరణాన్ని కల్పించేందుకు ఈ ఘటనకు పాల్పడ్డారు. అసలు అధికారి ఇన్ని రోజులు వరకు ఎందుకు దాడి విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇందులో రాజకీయ కోణం ఏమైనా ఉందా అనే చర్చ తీవ్రం గా సాగుతోంది. ఇటువంటి సంఘటనలు ప్రేరేపించి, సహకరించిన, ప్రోత్సహించే వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సుమారు గత 18 నెలల క్రితం చంద్రుగొండ మండలం పరిధిలోని బెండాలపాడు అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాసరావును గొత్తికోయలు అతి కిరాతకంగా కత్తితో దాడి చేసి హత్య చేసిన సంగతి విధితమే. అటవీ అధికారులకు ఇలాంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. విధులు నిర్వహించేందుకు కూడా భయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యతోనే లక్ష్యాలను సాధించవచ్చు : ఎమ్మెల్యే రాగమయి




ప్రజాపక్షం/కల్లూరు: విద్యతోనే లక్ష్యాలను సాధించవచ్చు అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి విద్యార్థులను కోరారు. విద్య తోనే తల్లి దండ్రుల యొక్క లక్ష్యాలను ఆశలను సాధించవచ్చునే ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. కల్లూరు గురువారం గురుకుల కళాశాలలో ఏర్పాటైన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యక్తి అభివృద్ధి మార్పు దేశాభివృద్ధిలో మార్పులు రావడానికి కారణం విద్య ద్వారానే అని, ప్రతి వ్యక్తిలో భయం ఎలా పోగొట్టుకోవాలి లక్ష్యం పట్ల అవగాహనతో పాటు మానవతా విలువలు తల్లిదండ్రులు, గురువులు గొప్పతనం అనే అంశాలపై కేవిఎల్ఆర్ బృందం సభ్యులైన రంజిత్, రాము, సుధాకర్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా చదవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, గిరిజనఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నివేదిత, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, ఎస్సై హరిత, ఎస్సీ, ఎస్టీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం, విద్యార్థులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక మాద్యమాల్లో రెచ్చగొట్టే, కించపరిచే పోస్టులు చేయకండి

**-ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోండి**
**-ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా చర్యలు**
**-ఎస్సై పి.రామారావు**



ప్రజాపక్షం/వైరా: సామాజిక మాద్యమాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గ్రూపుల్లో పోస్టులు పెడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలు అయినా ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్‌బుక్ గ్రూపుల్లో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కించపరిచే విధంగా పోస్ట్ చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రూపుల్లో వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగి మెసేజ్‌లు వస్తే వాటిని ఫార్వర్డ్ చేసిన అలాంటి వారిపై కూడా నేను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిషన్‌లు చాలా జాగ్రత్తగా ఉండాలని గ్రూపుల్లో తప్పుడు పోస్టులు ప్రజల మధ్య విబేదాలు రెచ్చగొట్టే పోస్టు పెడితే వెంటనే వారిని గ్రూప్ నుంచి రిమూవ్ చేసి వాటిని తొలగించాలని లేకపోతే గ్రూప్ అడ్మిన్ కూడా ఇబ్బంది పడతారని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండే వాటిని పోస్ట్ చేయాలని తప్ప ప్రజలకు ఇబ్బందికరంగా కలిగించే వాటిని పోస్ట్ చేయవద్దని ఆయన అన్నారు. గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరు ఎక్కడ ఎలాంటి గొడవలు చేయవద్దని మద్యం సేవించి రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారికి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాపై అధికారులు నిమజ్జనం ఏర్పాట్లపై సూచనలు స్థలాలు చేయడం జరిగిందని, పూర్తిగా పోలీస్ నిఘా పరిధిలోనే నిమజ్జనం ఉంటాయని, ఎవరు ఎక్కడ ఎలాంటి ఆటంకం కలిగించిన రెచ్చగొట్టే విధంగా మాట్లాడినా సహించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిరంతరాయంగా 24 గంటలు పోలీస్ నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రామారావు కోరారు.

# పత్తి దిగుమతి సుంకాలను తగ్గించొద్దని డిటికి వినతి

ప్రజాపక్షం/ఇల్లెందు: పత్తి దిగుమతి సుంకాలను తగ్గించొద్దని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, నాయిని రరాజు, ఆలేటి కిరణ్ మాట్లాడుతూ..కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం, ట్రంప్‌తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి సుంకాలు తగ్గించడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫారుసులను అమలు చేయాలని, పత్తికి క్వింటాకు రూ.10,075లు చెల్లించాలని, అన్నిరకాల పంటలకు మద్దతు ధరలు చెల్లించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.రాసుద్దీన్, కొక్కు సారంగపాణి, బుర్ర వెంకన్న, రేసు బోసు, కల్తి సీతారాములు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో స్వయం పాలన దినోత్సవం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ ఐదు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌గా, ఉపాధ్యాయులుగా, సబ్ స్టాఫ్‌గా విద్యార్థులే విధులు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయుల వలే సాంప్రదాయ దుస్తులు చీర కట్టు, పంచెకట్టు ధరించి బోధన నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా తొలి ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందన్నారు. ఉపాధ్యాయులు తమ శిష్యులను ఎటువంటి బేధం లేకుండా ఉన్నత స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతారన్నారు. తమ శిష్యులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు తొలుత సంబరపడేది ఉపాధ్యాయులే అన్నారు. ఆధునీక సాంకేతికతను నేర్చుకుంటూ ఉపాధ్యాయులు నేటి ఆధునీక కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తున్నారన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ ఐదున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తిలా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతారన్నారు. ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందన్నారు. ఇటువంటి వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు ఎంతో అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని నిమజ్జన ఘాట్లను మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వినాయక నిమజ్జనోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. శోభాయాత్రతో పాటు నిమజ్జన ఘాట్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. నిమజ్జన ఘాట్ల వద్ద బారికేడ్ల ఏర్పాటుతో పాటు గజ ఈతగాళ్లను, భారీ క్రేన్లను, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని ప్రజలకు మేయర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కిలారి కిరణ్



ప్రజాపక్షం/కొణిజర్ల: కొణిజర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బాడపోతుల బాబు ఇంటి వద్ద దొడ్డప నేని రామారావు అధ్యక్షతన జరిగిన సమావే శంలో వివిధ అంశాలపై చర్చించి పార్టీ బలోపేతం చేయడం కొరకు కార్యవర్గ కమిటీని వివిధ అంశాలపై చర్చించి పార్టీ బలోపేతం చేయడం కొరకు బోడపోతుల బాబు సమక్షంలో అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కొణిజర్ల మండల నూతన అధ్యక్షులుగా కిలారి కిరణ్‌కుమార్ ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పొట్లపల్లి జీడయ్యని, ఉపాధ్యక్షులుగా భూక్యా మీటునాయక్‌ని, యూత్ అధ్యక్షులుగా రావు సురేష్‌ని, కార్యవర్గ సభ్యులు కాంపెల్లి సురేష్, కొండబోయిన సత్యనారాయణ, సువర్ణకంటి సిరియా, ధరావత్ షీరూ, ఇస్లావత్ శ్రీను, లకావత్ ప్రకాష్, దుంపల ప్రకాష్, బత్తుల వెంకటేశ్వర్లు, రేగళ్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ కొణిజర్ల మండల గౌరవ సలహాదారులు దొడ్డపనేని రామారావు, బాడబోతుల బాబు, పాము వెంకటేశ్వర్లు, ధరావత్ బాబులాల్ ఎన్నుకున్నారు.